
KRISHNA PICTURES'
AMMALAKKALU
TELUGU
Direction
Supervision
YOGANAND [illegible] PRASAD....
BALU BROS


కృష్ణా పిక్చర్సు వారి
అమ్మలక్కలు
D/23-9-54
16
BALU BROS

## నటులు:

| | | |
|---|---|---|
| N. T. రామారావు | — | కుమార్ |
| రేలంగి | — | రియో |
| B. R. పంతులు | — | రామయ్య |
| D. బాలసుబ్రహ్మణ్యం | — | కిష్టయ్య |
| DR. శివరామక్రిష్ణయ్య | — | అచ్చన్న |
| అమర్‌నాథ్ | — | సుందర్ |
| సుధాకర్ | — | బాల కుమార్. |

తదితరులు.

★

## నటీనటుమణులు:

| | | |
|---|---|---|
| పద్మిని | — | ఉష |
| లలిత | — | శాంత |
| ఋష్యేంద్రమణి | — | సుగుణమ్మ |
| బాలసరస్వతి | — | రూప |
| S. D. సుబ్బులక్ష్మి | — | రాజమ్మ |
| సూర్యకాంతం | — | శేషమ్మ |
| అంగముత్తు | — | వెంకమ్మ |
| సురభి కమలాబాయి | — | పార్వతి |
| ఇందిర ఆచార్య | — | DR. కమల |
| లక్ష్మీప్రభ | — | DR. కస్తూరి |
| సరోజ | — | తార |
| బేబి సరస్వతి | — | బాలఉష |

తదితరులు.

# అమ్మలక్కలు

అమ్మలక్కలు ప్రతి వూళ్లో వుంటూనే వుంటారు. వాళ్లకొక ప్రత్యేకత ఎందుకొచ్చిందంటే, ప్రతి విషయం వాళ్లకే కావాలి. . వాళ్లు అడుగు పెట్టని యిల్లుండదు. వాళ్లు తంపెలు పెట్టని కుటుంబాలుండవు. ఇదంతా వాళ్లేదో దురుద్దేశ్యంతో చేస్తారనుకోకండి కొట్లాటలకు, జుట్టు ముళ్లకు, వాళ్ల అమాయికత్వమే మూలకారణం.

ఒకానొక వూళ్లో అమ్మలక్కలుంటారు. అదేవూళ్లో రామయ్య కిష్టయ్య అనే యిద్దరు రైతు మిత్రులుంటారు. రామయ్య తన కుటుంబాన్ని అంటే భార్య సుగుణమ్మ, కుమారులు, సుందర్, కుమార్, కూతురు రూప, వీళ్లని పేద వ్యవసాయంవల్ల వచ్చే ఆదాయంతో పోషించడానికి కష్టపడుతూవుంటే, తన బంధువు ఒకాయన పట్టణంలో చిన్న చిన్న కాంట్రాక్టు పనులు చేసుకోడానికి, సహాయం చేస్తానని, రమ్మంటాడు. రామయ్య పట్నం పోవడానికి, చేతిలో డబ్బులేక కష్టపడుతూ, చివరికి తన స్నేహితుడైన కిష్టయ్య దగ్గర కొచ్చి, విషయం అంతా చెప్పుకుంటాడు, కిష్టయ్య ఏమాత్రం సంశయించక, తన భార్య రాజమ్మ మెళ్లో గొలుసుతీసి, బలవంతంగా రామయ్య చేతిలో పెట్టి ఆ వస్తువు తాకట్టు పెట్టిన డబ్బుతో పట్నం వెళ్లి రమ్మంటాడు.

రామయ్య ఒంటరిగా పట్నం బయలుదేరుతాడు. తన బంధువు కంట్రాక్టరు సహాయంతో చిన్న చిన్న కంట్రాక్టు పనులుచేస్తూ, ఆ వ్యాపారంలో స్థిరపడతాడు. రామయ్య భార్య సుగుణమ్మ, రాజమ్మ దగ్గర కెళ్లి ఆమె బంగారు గొలుసు తిరిగి యిస్తూ, తన కుటుంబం యీనాడు సుఖంగా వున్నారంటే, అదంతా రాజమ్మ చేతి చలవేనంటూ, “మా కుమార్‌కు, మీ ఉషనే తప్పక పెండ్లి చేయాలని” కోరుతుంది.

రామయ్య తన కొడుకులను చదువుకోసం పట్నం తీసుకెడతాడు. చిన్నతనంనుంచి, అన్యోన్యంగా పెరుగుతున్న కుమార్, ఉషలు ఎడబాటుకు కష్టపడతారు. బండి సాగుతుంటే, ఉష తనూ పట్నంపోయి చదువుకుంటానని. వాళ్ల అమ్మా, నాన్న దగ్గర ఏడవడం మొదలెడుతుంది. పక్కనే వున్న అమ్మలక్కలు “మీ నాన్న కంట్రాక్టు పనులుచేసి యింత డబ్బు గడిస్తే, నువ్వూ పట్నం వెళ్లి చదువుకో వచ్చు, వూరుకో,” అంటారు. ఆ మాటలకి కిష్టయ్య పౌరుషపడి భార్య ఒంటిమీద వున్న గొలుసు తీసి కెళ్లి తాకట్టుపెట్టి,

ఆ డబ్బుతో అమ్మాయిని పట్నంతీసి। కెళ్లి, వాళ్ల బంధువైన కాంతమ్మ యింట్లో పెట్టి, కుమార్ చేరిన బళ్లోనే కూతుర్ని చేర్చి యింటికి వస్తాడు.

ఉష కుమార్‌లు ఒకే చోట చదువుకుంటూ అన్యోన్యంగా ప్రేమించు కుంటూ పెద్దవాళ్లవుతారు. సుగుణమ్మ పదివేల కట్నానికి ఆశపడి శాంత అనే గయ్యాళి గంపను తీసుకొచ్చి, పెద్ద కొడుకు సుందర్‌కు పెళ్లి చేస్తుంది. ఆ పెళ్లిలో అమ్మలక్కల మాటలు విని, సుగుణమ్మ తన కుమార్‌కి ఉషను పెళ్లి చెయ్యనని, నలుగురిలో రాజమ్మను అవమానిస్తుంది. కిష్టయ్య భోజనం దగ్గర నుంచి, కోపంతో లేచి, రాజమ్మను తీసుకొని వెళ్లిపోతాడు. తరువాత పట్నం వెళ్లి బలవంతంగా కూతురు చదువు మాన్పించి, యింటికి తీసుకొచ్చి, కుమార్‌ను పూర్తిగా మరిచి పొమ్మని మందలిస్తాడు. పెళ్లి సంబంధాలకోసం బయలుదేరుతాడు. ఉష, కుమార్‌లు వియోగంవల్ల చాలా బాధపడుతుంటారు. కుమార్ స్నేహితులు ఈ విషయమంతా గమనించి, ఉషకోసం, యిద్దరమ్మాయిల్ని పంపుతారు. వాళ్లు ఉష దగ్గరి కెళ్లి, కుమార్‌ని రిజిస్టరీ పెళ్లి చేసుకోడానికి ఒప్పిస్తారు. రాజమ్మ విధి లేక, కూతురు సౌఖ్యం ఆలోచించి, దీవించి పంపుతుంది.

పట్నంలో ఉష, కుమార్‌లకు రిజిస్టరీ పెళ్లి జరిగిన తరువాత, విందుకు రామయ్యసకుటుంబంగా వచ్చి, వధూవరులను చూచి, ఆశ్చర్యపడతాడు. సుగుణమ్మ అందర్ని తిట్టడం మొదలెడుతుంది. అదే సమయానికి పోలీస్ సహాయంతో కిష్టయ్య అక్కడికివచ్చి, కుమార్‌ను అరెస్టు చెయ్యాలంటాడు. "పెళ్లి సర్టిఫికెట్ వున్నప్పుడు మేము చేసేదిలేదని," వచ్చిన పోలీసులు వెళ్లి పోతారు. ఉష క్షమించమంటూ, తండ్రికాళ్లమీద పడి, ప్రాధేయ పడుతుంది. కిష్టయ్య చీదరించుకుని, కోపంతో వెళ్లిపోతాడు. రామయ్య విధలేక వధూవరులను తీసుకొని యింటికి వెళుతాడు.

ఉష వెళ్లి ఒక యమకూటంలో పడుతుంది. కుమార్ స్వతంత్రుడు కాడు. అత్త సుగుణమ్మ ఒక రాక్షసి, రామయ్యగారు ఆమె చేతిలో కీలుబొమ్మ, తోటి కోడలు శాంత ఒక గయ్యాళి గంప. వీళ్లందర్ని నెగ్గుకొని, ఎలా బయట పడుతుంది ఉష? ఇంతలో కుమార్‌కు విదేశాల్లో చదువుకోటానికి స్కాలర్‌షిప్ వస్తే అతను వెళ్లి పోతాడు. తన అమ్మగారింటికి పోవడానికి తండ్రి కర్కోటకుడు. ఉన్న కాస్త భర్త అండా, అతను వెళ్లి పోవడంతో పోయింది. తరువాత ఏమి జరుగుతుందో తెరమీద చూడండి.

---

పాట 1. కుమార్, ఉషా

కన్నెమావి తోటలోన చిన్నారి యిల్లు గట్టి
కలసీ కాపురమ్ము చేయుదామా
కులాసాగ పాటపాడి ఆడుదామా ఓ ఓ ॥ కన్నెమావి ॥

కుమార్: వేస్తాను యింటిముందు పూపందిరీ
ఉషా: పువ్వు పందిళ్లకూ
నేనో నేటి నీరు తెచ్చి పోస్తానోయ్
కుమార్: విరబూసె నోయ్
కుమార్, ఉషా: ఓ. ఓ. . కన్నెమావితోటలోన చిన్నారి యిల్లు గట్టి
కలసీ కాపురమ్ము చేయుదామా
కులాసాగ పాటపాడి ఆడుదామా
కుమార్: ఓ. ఓ. దుక్కి దున్ని విత్తువేసి, నీరు పెడతా
ఉషా: నేనింటనుండి వంటచేసి పెడతానోయ్
కుమార్: నే నాలగాచి పాలు పితికి తెస్తా
ఉషా: నేనిల్లు గాచి దీపం వెలిగిస్తా
కుమార్ ఉషా: మన సంసార మీలాగసాగేనో. ఓ. ఓ. ॥కన్నెమావి॥
కుమార్: మనలోన ఆరుపోరు రాకూడదూ
ఎప్పుడు రాకూడదు
ఉషా: ఎవరేమన్ననూ నేను మారాడ నోయ్
నీకు ఎదురాడనోయ్
కుమార్: మనలోన ఆరుపోరు రాకూడదూ
ఎప్పుడు రాకూడదూ
ఉషా: ఎవరేమన్ననూ నేను మారాడనోయ్
నీకు ఎదురాడ నోయ్
కుమార్: కష్టం నష్టం కూడివచ్చినా కట్టిన యిల్లు కాయాలి
ఉషా: ఇష్టం కొద్ది కట్టిన యింట్లో యిద్దరు కలసీ వుండాలి
కుమార్: సంసార మీలాగ సాగేనా
ఉషా: కొనసాగే నోయ్
ఉషా కుమార్: ఓ. ఓ. కన్నెమావి తోటలోన చిన్నారి యిల్లు కట్టి
కలసీ కాపురమ్ము చేయుదామా
కులాసాగ పాటపాడి ఆడుదామా

## పాట 2. కుమార్, ఉషా

ఉషా : నీవే నా ప్రేమా
కుమార్: ఔ లే ఓ లేమా
ఇద్దరు : ప్రేమా సీమా ఏ లేమా
ఉషా : లోకాలేలే ఆనందాలూ
నీజత నా వేనోయీ
కుమార్: నీతో ఉంటే నా జన్మంతా
నిండూ వెన్నెల హాయీ
ఉషా : నీకనుగొనలనూ కదలునోయీ
కలలూ వేయీ అందాలుగా
కుమార్: వయసు మనసుల మోహాలా
గల కలరూపు రుచిజూపు చందాలవీ
ఉషా : మాలగ మెలసిన పువులు దారం
కలసి సాగూ మా జీవితం
ఇద్దరు : మనసు పలికెడు మా గీతీ
మదికలవారు వినగోరు సంగీతమూ

## పాట 3. నాట్యము - నాటకము

గీతా : ఉండాలోయ్ - ఉండాలి
కోటకు ఒక జెండా - నెరి
కొప్పున పూదండా - ఒయారీ
కోమలికీ మగ అండా - ఉండాలోయ్
గువ్వకు గూడూ - అవ్వకు తోడూ
యువ్వనికీ మగజోడూ
ఉండాలోయ్ - జీవితమంతా
వెన్నెల కరగీ - రాలు
వరాల పున్నమరే యీలా
సుఖాలా దీవనలా జరగాలోయ్ ॥ ఉండాలోయ్ ॥
రాధా : పైన పటారం -లోనలొటారం
మగాడి జోలీ - మనకొద్దూ
కతారివంటి మితారి ఒంటిగ
కంట పడింవా - హో - క్లోజ్
అలికి చేసిన బాసలు రద్దూ
కొత్తపద్దూ . . . నవ్వొద్దూ
గీతా : మావారు మంచివారు అటు
వంటివారు కారు
మావారు మంచివారు - నా
మాట దాటి పోలేరు
కడు మచ్చికైనా మగవారూ
మావారు మంచివారు
నాపైన ప్రీతి హెచ్చు
నాపైన ప్రీతి హెచ్చు - నే
కోరిన వన్నీ కొని తెచ్చు
పరాయి పడుచంటే తప్పని
వెరచి . . . వెనక్కి వచ్చు
రాధా : అని . . . నీ వనుకొంటున్నావు
గీతా : కాదని నిరూపిస్తావా ?
రాధా : నిక్షేపంలా . . సై . .
గీతా : సై . .
రాధా : అయితే . . . అవసరపడకాగు
ఆపాదమాటునదాగు
బయటేస్తా బావగారి బాగోగు
రాజా : హల్లో హల్లో లేడీ మైడియర్
గుడీవినింగ్ రాధా కం హియర్
హల్లో హల్లో లేడీ మై డియర్
గుడీవెనింగ్ రాధా కం హియర్.
రాధా : నయాలు చాల్లేవయ్యా మహాశయా
ఇటుతారాడ తమరిట పనేమయా
గీతా టు షేసరసనా
కనరాదదేం వై డియర్
రాజా : అమ్మగారూ పిలిపిస్తే
అక్కగారూ వేంచేస్తే

అడుగు నాగతీ అధోగతీ
అంతూలేని అవస్థా

రాధా : వస్తా . . . సెలవిప్పిస్తే

రాజా : కూచో రాధా

రాధా : మీకేం బాధా

రాజా : మనసాయె నీ మీద రాధా
నను మన్నించి చేకొనరాదా
మనసాయె నీ మీద రాధా

రాజా : తగునా ఈ వగలూ
నీ కగునా ఈ దిగులూ

రాజా : జవరాలా నే తాళజాల నీ జాలము
జవరాలా నే తాళజాల నీ జాలము
మనసాయె నీ మీద రాధా
నను మన్నించి చేకొనరాదా ॥ మన ॥

రాధా : కోపమా ప్రియురాలిపై
పరితాప భారము నాపరా
ఓపలేని సుఖం బొసంగెద
రేపురారా రాజరాజా

రాజా : ఓకే - కమింగ్ టుమారో
గుడ్ బై - చీరియో

రాధా : రావే చెలీ గీతాబలీ మన
బావా ఘరానా కంటివా
మొగమోట పెట్టి మెడకుచ్చు వేసే
మగవారి నమ్ముట మనదోసమూ
మన బావా ఘరానా కంటివా ॥ రావే ॥

గీతా : నమ్మించి నాసామి ఇటు జేసెనే
నట్టేటిలో నన్ను ముంచేసెనే
దరిలేని బ్రతుకాయె దిగులాయెనే
మరివేరె దారేది లేదాయెనే ॥ నమ్మించి ॥

రాధా : ఏడవకక్కా . నే కుదురుస్తాగా తిక్క . . .
తెలిసిందా ?

గీతా : తెలిసింది.

రాధా : అలా చేద్దామా

గీతా : నీ మేలు మరువను

గీతా : అదో వచ్చేనే నా సామీ
అతిదగాకోరు ఆ సామీ
మదీలోపలా లేనే లేనీ
మమతా జూపేవాడు . . ఓ. ఓ. ॥ మదీ ॥
మసీ బూసిన మారేడు
ఆడుగదో వచ్చెనే వగకాడు

రాధా, గీతా : మాదే ప్రపంచం
మము వరించే
మది కరగించే
నవ ప్రపంచం
పొదరింటిలోన రతనాల పట్టె మంచం
మాదే ప్రపంచం
ప్రియుడిటొచ్చినా, పిలువ జొచ్చినా
అరచి చచ్చినా, చలించమూ
తలొంచి భరించ తలంచమికపై
మాదే ప్రపంచం

గీతా : అయ్యో - అమ్మో - అయ్యో

రాజా : ఎవడే వీడు ?

గీతా : కాలేజి ఫ్రెండు ఇతండు
ఇంగ్లాండు రిటర్న్డు - ఘనుండు ॥ కాలేజి ॥
మనసు పెప్పరమెంటు
మనిషెలక్ట్రిక్ కరెంటు - ఎక్సు మిలిటరీ
సార్జెంటు - ఓ ఓ - - ॥ కాలేజి ॥

రాజా : ఛీ ! కులటా - ఏమిటీ నాటకం ?

గీతా : మీరాడేదో ?

రాజా : ఏమిటది ?

రాధా : చెప్పనా ?

రాజా : చెప్పు

రాధా : నిన్న మాపున పార్కున ఓ దొర
సిమెంటు తిన్నెల వెనకాల . ఓ . ఓ ॥ నిన్న ॥
కన్నెపిల్ల దరిజేరి . . కోరి
కౌగిలి బ్రతిమాలి ॥ కన్నె ॥

అంతనా చెలి—
కోప మా ప్రియురాలిపై
పరితాప భారము నా పరా ॥ కోపమా ॥
ఓపలేని సుఖం బొసంగెద
రేపు రమ్మని వెడలి పోయే

రాజా : తల్లీ ! క్షమించు . తప్పు తప్పు

గీతా, రాధా, రాజా : పెళ్లాడిన పెద్దల్లారా
పెళ్లాడే పిన్నల్లారా, ఓహో
పెళ్లాడిన పెద్దల్లారా
పెళ్లాడే పిన్నల్లారా
నీతిగ మీరూ నడవాలీ . సం
సార సాగరం ఈదాలి
సంసార సాగరం దాటాలంటే
నూటిగ మీరూ నడవాలీ
భళీ భళీ భళీ - భళా భళీ
పతియే సతికీ ఇహపరదైవం
పతికీ సతియే జీవం
పెళ్లాడిన పెద్దల్లారా
పెళ్లాడే పిన్నల్లారా
నీతిగ మీరు నడవాలి
సంసార సాగరం ఈదాలి

## పాట 4. కుమార్, ఉష

ఉషా : కన్నెమావి తోటలోన చిన్నారి యిల్లుకట్టి
ఎన్నెన్నో కలలనూ కన్నామే—
చిన్నారి ప్రేమ కన్నీరయేనా
బ్రతుకే వియోగాలకేనా

కుమార్: పలుకు పంతాల పాలై పోయీ
వలపే వృథాయై పోయేనా
ఆ నాటి ఆశ మాసీ పోయేనా
నిలిచేన మాకు నిరాశే ॥ చిన్నారి ॥

ఉషా : చిన్ననాటి వలపు రూపే
చెదరి పోయె ఈ విధానా
కరుణమానీ కన్నవారే
చెరపినారు చెలిమినీ ॥ చిన్నారి ॥

కుమార్: పిలువరానీ పలుకరానీ
బ్రతుకులాయె ఈ దినానా
చెరగిపోనీ స్మృతియే నాకు
మిగిలిపోయె గురుతుగా ॥ చిన్నారి ॥

## పాట 5.

అందరు : హురే - హురే -
అప్పుటేటు దంపతులారా
హేట్సాఫ్ మీకు హురే హురే

బాలురు : బి.ఏ., యం.ఏ. పాసైనందుకు
ఫలితం పంఘం మరమ్మత్ . . . రైటో

బాలికలు : పైసాకోసం పడుచును తాతకు
కడతామంటే ఒద్దంటాం . . . ఓకే అప్టుడేటు . . .

బాలురు : అస్తా విస్తపు చాదస్తాలూ
ఆచారాలు రద్దంటాం - . . . రద్దంటాం

బాలికలు: అర్థం కలిగిన అలవాటైతే
నెత్తిన పెట్టుకు పూజిస్తాం - . . . - ఓ యస్

బాలికలు: ప్రేమా పెళ్లి మన వ్యవహారం
పెద్దల పేచీ వస్తే - . . . బేస్తూ - కుదేలు
ప్రేమకు లేదూ పేదాసాదా
హోదాలన్న విభేదం

అందరు : మాయని ప్రేమే మారని మాటే
మనసుకు మంగళ సూత్రం ॥ అప్పటేట్ ॥

పాట 6. రియో - తారా

రియో : నీ కోసం అవనీ ఆకాశం
గాలించీ వెదకి చూశానే
తీపి చూపులా చిరంజీవి
రేపుమాపు నా పరంజ్యోతి
రూపు ఈ రూపే ॥ నీ కోసం ॥

తారా : తారనురా, సినిమా తారనురా,
గురుతారని ఆ తారలలోనా ॥ తారనురా ॥
తారకమా తారా నా కన్నులలో తారా
శ్రుతిపేయముగా ఘలా ఘలా మ్రోయునితారా ॥ తారనురా ॥

రియో : నీవెనా వలపు తోటలో పూవువే
పూవులా నొలుకు తేనెలా బావివే
మోజువే లవ్వు పోజువే రౌజువే
వేసవీనైటు వెన్నెలా లైటు విందు నీ సైటు ॥ నీ కోసం ॥

తార : ఈ బిగీ కౌగిలీ సడలించేవోయీ
ఎవలేని నిషాలెవో విరిసేరా
కలకాల మీ లీలా సాగేనా నాసాటీ
సుఖడోలికలా మనే చెలీ లేదు జగానా ॥ తారనురా ॥

పాట 7. ఉషా, కుమార్

ఉషా : పెనుగొను మనసుల ప్రియా ప్రియులకూ
ఎడబాటంటే నగుబాటూ
మరులైతే . . . ఔలే
విరహానికి దాసోహాలూ
పరిహారిమి మీరా మనేవారికి
వినార మేలా వెరపేలా ॥ పెనుగొను ॥

చెలి మనసు, చెలుని తలపునా, వలపు మేలుకొలుపూ
చెలీ మనసునా చెలుని వలపు చెదరని రూపూ నిలుపూ
తనువూ, తనువూ దూరమైనా, మనసూ మనసూ చేరువే
ఎదుట నున్నా, ఏమైనా, ఎన్నటికైనా వారొకటే ॥ పెను ॥

కుమార్ : ఎడబాటూ ఒకమేలే అదీ ఒకందుకు ఏలే
పరులెరికేగానీ పసేమీ కనరానీ లీలా
మనసు లోపలే మమతలు మీరా, మూగసైగగా పాడీ
పవలూ రేలూ ప్రణయ జీవులూ, బ్రతుకే కలగా చరింతురే

ఇద్దరు : పెనుగొను మనసుల ప్రియా ప్రియులకు
ఎడబాటంటే నగుబాటూ

పాట 8. రూపా, రియో

రియో : రూపా, రూపంటే మాటా అగ్గిభరాటా
పాటీలేని అందాలా మూటా నేతి పరోటా
పాత తారలకి, నీ చందం పచ్చి వెలగకాయ
చూచేవారికి, నీ అందం తలతిరిగే లెంపకాయ్ ॥ రూపా ॥

రూపా : దగాకోరు మగతీరింతే
మనసైతే రవంతా కొండంతా
గ్యాసు బనాయించకోయీ
నాముందూ సాగదోయీ
రియ్యో - మీ మాటా జూటా - ఈ తగలాటా
సిస్సల్ పూటామూపాయాల మూటా సిల్కు టఫేటా

రియో : సవాల్ చేస్తే, తప్పని నా
జవాన్ ఎవనియ్యా - రియో - రియో
సరాసరే నిను తారల్లోకి గిరాటు వేస్తానోయ్
తరతరాలకి కీర్తి గడిస్తా
ఇది ఖరార్, మనం తయార్ జనులకు దిల్ బహార్ ॥ రూపా ॥

రూపా : అలాంటి వాడవైతే, సై అంటా

రియో : అంటే - చూపిస్తా నాతఢాకా
గరంమసాలా ఘుంఘుమా జమాయిస్తా
నవరసులా నినుదొర్లిస్తా ॥ రూపా ॥

పాట 9.

ఒక స్త్రీ : ఝణ్ ఝణ్ ఝణ్ ఝణ్ అందెలు మ్రోయా
మునుసాగె ప్రీతి యమునకూ

మనసాగ మోహితమతియై వేణుగానలోలు
మాధవుగన చెలి రాధా ॥ ఝణ్ ॥

కోరికలే తనదారి తీయా
విరులావాడల తిరుగు ఒయారీ
గోపీహృదయ విహారీ
జాడల నడుగుచు ఏటీదరులా
విరులా వాడల తిరుగా
ఝణ్ ఝణ్ ఝణ్ ఝణ్

## పాట 10. కుమార్, ఉషా

కుమార్: మారాడ వేలే మారాల చిలుకా
మా మీద నీ కలుకా
దేశాల నెన్నో తిరుగాడి నేడు
దరిచేర వంతాలా -

ఉషా: చిన్నారి పాపా విన్నావుగాదా
కన్నీటి నాగాథా
నా ఉపకార చింతే అపచారమాయె
అపవాదు నాకాయే ॥ చిన్నారి ॥

పలువురి మాటా పాటించీ
పతిగూడ నన్ను కాదనునో
ఈ పలుకాకి మూక పలు కీసడించీ
ననుగైకొనునో
చిన్నారి పాపా తెలిపేవ నీవు
నారాత లేమానో
ఒడుదొడుకాయె బ్రతుకంతా
గడియేని శాంతిలేదాయే
సుడిగాలి రేగే నడిసాగ రానా
పడవాయే నారాత ॥ చిన్నారి ॥

---

Renaissance Printers Ltd., 191, Triplicane High Road, Madras-5

# టెక్నీషియనులు

★

కథ, మాటలు:
సదాశివబ్రహ్మం

పాటలు:
సముద్రాల జూనియర్

సంగీతం:
స్వర్గీయ సుబ్బరామన్
విశ్వనాథన్
&
రామమూర్తి పార్టీ

పాటల రికార్డింగ్:
T. S. రంగస్వామి

శబ్దం:
V. రంగాచారి

స్టిల్:
నాద్

ఫోటోగ్రఫీ:
బొమ్మన్-D-ఇరానీ

కళ:
తోట

ఎడిటింగ్:
నటరాజ ముదలియార్

పర్యవేక్షణ:
ప్రసాద్

దర్శకత్వం:
యోగానంద్